

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 143 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 24, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కార్మికులను కన్నీరు పెట్టిస్తున్నారు !









**ఆర్టీసీ కార్మికులను అరిగోస పెట్టుకుంటున్నారు**

**నర్సంపేట బస్ డిపోలో ఆత్మహత్యకు పాల్పడిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్**

**ఆర్టీసీ ఆస్తులను అమ్ముకున్న ప్రభుత్వాలు**

**ఆర్టీసీ ఆస్తులను ఆగంపాలు చేస్తున్నారు**

**ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారు**

**ఆర్టీసీ కార్మికులకు మేలు చేయాల్సింది పోయి కీడు తల పెడుతున్నారు**

**ఆర్టీసీలో వేయబడుతున్న వేలకోట్ల టెండర్లు దేనికోసం**

**ఆర్టీసీ లోని వేలకోట్ల ఆస్తులు ఏమయ్యాయి**

**మహిళలకు ఫ్రీ బస్ అని పెట్టి ఆర్టీసీ కార్మికులను చిత్రహింసలు పెడుతున్నారు**

**ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలు మొదలయ్యాయి**

**కేంద్రంతో ముడి పెట్టుకుని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు**

**కార్మికుల ఉసురు చేసుకుంటే ప్రభుత్వాలకు వచ్చే లాభమేంటి**

**ఆస్తులు తాకట్టు వేసిన వేలకోట్ల రూపాయలు వచ్చేవి : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఆర్టీసీ కార్మికులను కష్టాలు పెట్టాలని తలపిస్తున్న ప్రభుత్వాన్ని చూసి ప్రజలు చిదరించుకుంటున్నారని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.మా రాష్ట్రం మాకు ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని తెలంగాణ ఉద్యమంలో పెన్డౌన్ చేసిన ఉద్యోగులలో ఆర్టీసీ కార్మికులు 50వేల మంది పైగా పాల్గొన్నారని వారంతా ఒకానొక సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటే చాలీచాలని జీతాలను సైతం వదిలి వేసుకోవడానికి సిద్ధపడ్డారని సంగతిని ప్రభుత్వాలు మర్చిపోయాయన్నారు. సుమారుగా 55 వేల కోట్లకు పైన ఉన్నటువంటి ఆర్టీసీ ఆస్తులను ప్రభుత్వాలు ఆగంపాలు చేయాల్సిన పరిస్థితిలు ఎందుకు నెలకొల్పబడినాయంటూ నిలదీశారు.ఆస్తుల నేమో ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకొని వ్యవస్థను ప్రైవేట్ పరంగా నడపడం ఎంతవరకు సమంజసము నేటికీ ప్రభుత్వాలు అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వాలే కావాలని కార్మికుల జీవితాలతో చెలగాటలాడుకుంటూ వాళ్ళ కుటుంబాలను బజారు పాలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేసినప్పుడు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ పై కక్షగట్టి అక్రమాస్తుల కేసుల్లో ఇరికించారని ఆ తర్వాత కార్మికులు భయాందోళనలకు లోనై ప్రభుత్వాలపై ఉద్యమాలు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారని

- మిగతా 2లో..

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి

**శంకర్ గౌడ్ మృతి పట్ల నైతిక బాధ్యత వహించేది ఎవరు?**

**ఆర్టీసీ సమ్మె ప్రాంతంలో నేడు పెద్ద ఎత్తున ఆందోళన జరిగే ఆస్కారం ఉంది**

**శంకర్ గౌడ్ మృతి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ సంఘాలు**

**కార్మికుడి ప్రాణం తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

2







# ఆర్టీసీ సమ్మె విరమించాలి - మంత్రిమండలి విజ్ఞప్తి



రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెను వెంటనే విరమించాలని రాష్ట్ర మంత్రిమండలి విజ్ఞప్తి చేసింది. కార్మికుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేసింది. కార్మిక సంఘాలు చర్చలకు రావాలని ఆహ్వానిస్తూ, ఈ రోజు (శుక్రవారం) కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందానికి సూచించారు.

- హైద్రాబాద్, జై భీమ్ న్యూస్

5

# తెలంగాణలో ఆరుగురు ఐపీఎస్‌లకు డైరెక్టర్ జనరల్ హోదా

**పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**డీజీగా పదోన్నతి పొందినవారిలో మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సజ్జనార్**

**లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉన్న మహేశ్ భగవత్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఆరుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ (డీజీ)గా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందినవారిలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు, చారుసిన్హా, అనిల్ కుమార్, వీసీ సజ్జనార్ ఉన్నారు. మహేశ్ భాగవత్ ప్రస్తుతం లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉండగా, స్వాతి లక్రా స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ డీజీగా ఉన్నారు. వీవీ శ్రీనివాసరావు తెలంగాణ పోలీసు నియామక మండలి చైర్మన్‌గా ఉన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగం, ఏసీబీ ఏడీజీగా చారు సిన్హా విధులు నిర్వహిస్తున్నారు. అనిల్ కుమార్ గ్రేహౌండ్స్ ఏడీజీగా ఉండగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ప్రస్తుతం వీసీ సజ్జనార్ ఉన్నారు.




# కేయూలో ఇస్తారు అక్రమాలపై విచారణ ఉండవా.!

**పరీక్షల సమయంలో క్రీడలు నిర్వహించమన్నది ఎవరు**

**జనవరిలో అనుమతులు ఏప్రిల్లో క్రీడలు**

**కేయూ డీన్ ఎఫైర్స్ కార్యాలయం చేయవలసిన విధి విధానాలు ఏమిటి?**

**డీన్ అనే పోస్ట్ పూర్తిగా అకాడమిక్స్ కు సంబంధించింది**

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇస్తారు కమిటీలో ఎలాగూ సభ్యుడిగా ఉంటాడు**

**విద్యార్థుల వినతి పత్రాలకు విలువ లేదా**

**విశ్వవిద్యాలయాన్ని అవినీతిమయానికి అంట కడతారా**

**నాకేం సంబంధం లేదు వీసి రిజిస్ట్రార్లే నా పేరు కమిటీలో వేశారు.. ఇస్తారి**

**ప్రస్తుతం స్టూడెంట్ డీన్ అఫైర్స్ ఆర్డర్ నా వద్ద లేదు**

**ఇస్తారి అధికార వ్యవహార శైలిపై సిబిఐ విచారణ జరిపించాలి**

**ఎవరి జీవిత చరిత్ర ఏంటో కాలమే నిర్ణయం చేస్తుంది**

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కార్మికులను కన్నీరు పెట్టిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఆర్టీసీ కార్మికుల జేఏసీని ఒకసారిగా ప్రభుత్వాలు రద్దు చేయడంతో కార్మికులు తీవ్రమైన గడ్డుకాలాలను ఎదుర్కొంటున్నారని వాపోయారు.పోరాడి సాధించకపోతే ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు అవస్థల పాలు కావలసి వస్తుందేమోనని భయపడి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండుసార్లు సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికిని ప్రభుత్వం తరఫున కొంతమంది పెద్దలు కొంతమంది ప్రభుత్వాధికారులు రాష్ట్ర ఆర్టీసీ కార్మిక సంఘాలతో జరిపిన చర్చలు సఫలమవడంతో ఉద్యమాలను ధర్నాలను సమ్మె నోటీసులను తాత్కాలిక విరమిస్తూ ఉద్యమాలు చేయకుండా ఆగిపోయారని అలాంటి చర్చల్లో భాగంగా ప్రభుత్వం తరఫున నాయకులంతా రవాణా శాఖ మంత్రి సమక్షంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఏవి నెరవేర్చకపోవడంతో తిరిగి ధర్నాకు దిగారని వాళ్ళ ప్రధాన ఎజెండలో భాగమైనటువంటి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని రాష్ట్ర పరిధిలోనే విలీనం చేయడానికి క్యాబినెట్ ఆమోదం సరిపోతుందని దానివల్ల 60 వేల పైచిలుకు కుటుంబాలు లబ్ధి పొందే ఆస్కారం ఉందని తెలుపుతున్నట్లుగా కార్మికులు ఎంతో వేదన పడుతున్నప్పటికిని వాళ్ళ ప్రధాన డిమాండ్లను నెరవేస్తామంటూ ప్రతి సందర్భంలో హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు హామీల నెరవేర్పును పెడచెవిన పెడుతూ ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఏ ఒక్క అసెంబ్లీ సమావేశాలలో కూడా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారాలపై చర్చలకు అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తూ ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్ల పరిష్కారాన్ని దాటవేయడంతో ప్రభుత్వంపై ఒక్కసారిగా విశ్వాసం కోల్పోయిన ఆర్టీసీ కార్మికులు ఎలాగైనా పోరాటాలతో మాత్రమే వాళ్ళ హక్కులు సాధించుకోవాలని నిశ్చయించుకొని ఉన్నపాటుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారని అందులో భాగంగానే రాష్ట్రంలో అన్ని ప్రధాన సెంటర్లలో ఆర్టీసీ కార్మికుల ధర్నాలు మార్మోగిపోతున్నాయని గుర్తు చేశారు.గతంలో ఒక్క రోజుకు సుమారు 45 లక్షల మంది ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు కల్పించిన ఆర్టీసీ సంస్థ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ప్రతిరోజు కోటికి పైన ప్రయాణికులు ఆర్టీసీ రవాణా సౌకర్యాలను వినియోగించుకున్నారని ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఏర్పాటైన కొత్తలో కొత్త బస్సులు లేక అల్లాడిపోయిన ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం భరించాల్సిన బారమంత వాళ్లే మోసి ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలను కల్పించాలని తెలిపారు.రాత్రనకా పగలనకా వాననక ఎండా అనకా కష్టకాలంలో కార్మికులంతా ప్రభుత్వానికి అండగా నిలువగా తెలంగాణ ప్రభుత్వ మాత్రం కార్మికుల శ్రమను దోపిడి చేసుకొని వాళ్లకు రావాల్సిన ప్రధాన హక్కుల డిమాండ్లను నెరవేర్చకుండా కార్మికులను కష్టపెడుతుండడం తెలంగాణ ఆర్టీసీ కార్మికులకే కాకుండా ఇతర కార్మికులకు కూడా ఎంతో ఇబ్బందికరంగా మారిపోయిందని వాటిని జీర్ణించుకోలేని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఉద్యమ సంఘాలు కార్మికులు చేస్తున్న పోరాటాలకు పూర్తి మద్దతునిస్తూ సహకరిస్తున్నారని గుర్తు చేశారు.ఏ ప్రభుత్వమైనా కార్మికులు చేస్తున్న ఉద్యమాలను ప్రతిపక్షాల వైపు నెట్టివేస్తూ సమస్యల పరిష్కారం చేయకుండా ప్రతిపక్షాల కుట్రలో భాగమంటూ తోసి వేస్తుండడం కార్మికుల ప్రాణాలతో చెలగాటల ఆడడమేనన్నారు.సినీ నిర్మాత ప్రముఖ పారిశ్రామికవేత్త సుబ్బిరామిరెడ్డికి 7500 పైచిలుకు కోట్లకు రుణం మాఫీ చేయగా లేనిది సుమారు 60,000 మంది కార్మికుల జీవితాలను బాగుపరచడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రాకపోవడం వికారంగా ఉందన్నారు.మరోవైపు ఆర్టీసీని ప్రభుత్వంలో కలపాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ కార్మికుడు శంకర్ గౌడ్ ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఒక్కసారిగా ఉద్రిక్తతను పెంచిందని తెలుపుతూ ఉన్నపాటుగా పెట్రోల్ పోసుకొని బలవంతంగా ప్రాణాన్ని తీసుకోవాలని నిర్ణయించుకున్న కార్మికుడు ప్రభుత్వం మొండి వైఖరితో ఆర్టీసీ కార్మికులను వేధిస్తుందని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు నర్సంపేట లోని డిపో కార్మికులు తెలుపుతుండగా శంకూర్ గౌడ్ శరీరం అంతా నిప్పంటుకొని కాలిపోవడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లుగా తెలుస్తుందన్నారు.ఒళ్లంతా కాలిపోవడంతో శంకర్ గౌడ్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని శంకర్ గౌడ్ ఆత్మహత్య పూర్తి బాధ్యత ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ను అందించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరసిస్తూ కార్మికులు చేస్తున్న సమ్మెలో ఇంకెంతమంది కార్మికులు ప్రాణాలు కోల్పోవాల్సి ఉంటుందో తెలంగాణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు ఒక వైపు ప్రయాణ సౌకర్యాలు నిలిపివేయబడుతుండగా మరోవైపు ప్రభుత్వం మొండి వైఖరితో ప్రైవేట్ బస్సులను నడిపిస్తామంటూ కార్మికులను బెదిరించడం వినడానికి విడ్డూరంగా ఉందన్నారు.కార్మికుల సమస్యల పట్ల చర్చ నిర్వహించి ప్రధాన డిమాండ్లను పరిష్కరించే మార్గాన్ని తీసుకోవాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ బస్సులతో కాలం గడుపుతామని ప్రకటనలు చేస్తుండడం ప్రభుత్వ ఒంటెద్దు పోకడలకు నిదర్శనంగా మారిపోతుందన్నారు.ఇదే అదునుగా చేసుకొని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం 50 శాతం టికెట్లు రేట్లు పెంచడం తెలంగాణలో కలకలం రేపుతుందన్నారు.ఎటు చేసి ప్రజలను ప్రమాదంలోనికి నెట్టివేయాలనే బలమైన ఆలోచన సూక్తులను కనబరుస్తున్నట్టుగా ప్రభుత్వ వైఖరి నడుస్తుందని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆర్టీసీ ఆస్తులని ప్రభుత్వంలో ఉంటుండగా కార్మికులను మాత్రం ప్రైవేటుపరం చేస్తూ ఆర్టీసీ సంస్థ ఆస్తులు నమ్ముకుంటూ ఆర్టీసీని దివాలా తీయించడం సమంజసం కాదన్నారు.ప్రభుత్వమే సమస్యను సృష్టించినట్లుగా ఉందని భావిస్తూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికుల కష్టాలను తీర్చేదని సూటిగా అడిగారు.తెలంగాణలో రవాణా శాఖ మంత్రి కార్మిక మంత్రి తక్షణమే స్పందిస్తూ ఆర్టీసీ కార్మికుల సంఘాలతో చర్చలు జరిపి ప్రభుత్వాన్ని ఒప్పించి వాళ్ల కుండబడిన ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించే విధంగా లిఖితపూర్వకమైన హామీలను ఇస్తూ తక్షణమే సమ్మె విరవింపజేసి కోట్లాది ప్రజల రవాణా సౌకర్యాలకు ఆటంకాలు కల్పించబడకుండా చొరవ చూపాలని సూచించారు. అదేకాని జరగకపోతే నేడు జరిగేది ఆర్టీసీ కార్మికుల సమ్మె అయినప్పటికిని బస్సుల రాకపోకలు నిలిపివేయబడడంతో రేపు ప్రజలు కూడా రోడ్లెక్కి ధర్నాలు చేసే ఆస్కారం ఉందని దీన్నంతటిని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా పరిగణిస్తుందో తెలియదు గానీ నాయకులేమో కుట్ర కోనాలంటూ ప్రతిపక్షాలపై నెట్టి వేయడం కార్మికులేమో పుట్టకూటికోసం ప్రాణాలకు తెగిస్తూ సమ్మె నిర్వహించడం నిరంతరంగా జరిగిపోతూనే ఉంటుందన్నారు.తెగించి కొట్లాడెటోనికి ప్రాణాలతో లెక్కుండదనేది ఆర్టీసీ కార్మికుల సమ్మెను చూస్తే స్పష్టంగా అర్థం అయిపోతుందన్నారు.ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మెను విరమింపజేయాలని ప్రజలను శాంతియుత మార్గంలో రవాణా సౌకర్యాలు ఉపయోగించుకునే విధంగా సహాయపడాలని తెలుపుతూ కార్మికులు చేస్తున్న సమ్మెకు జై భీమ్ సంస్థ చైర్మన్గా సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నానంటూ తెలియజేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి

### శంకర్ గౌడ్ మృతి పట్ల నైతిక బాధ్యత వహించేది ఎవరు?

### ఆర్టీసీ సమ్మె ప్రాంతంలో నేడు పెద్ద ఎత్తున ఆందోళన జరిగే ఆస్కారం ఉంది

### శంకర్ గౌడ్ మృతి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ సంఘాలు

### కార్మికుడి ప్రాణం తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందడం తీవ్రమైన వేదనను మిగిల్చింది. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండైన ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడమనే ప్రక్రియ ఆలస్యం అవుతున్నందున ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన వల్ల తీవ్ర మనస్థాపానికి గురైన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ నర్సంపేట బస్ డిపోలో సమ్మె జరుగుతుండగానే తోటి కార్మికులందరీ ముందు తన నిండు ప్రాణాన్ని తనంతట తానే తీసుకోవడం తన ఒంటిపై శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడంతో తోటి ఉద్యోగులు హుటాహుటిన ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ కు తీసుకు రావడం జరిగింది.తన ఆరోగ్యం క్షీనిస్తుండటంతో ఇంకా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ కు తరలించగా శంకర్ గౌడ్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి రెండు కోట్లూ ఎక్రిగేషియా, ప్రకటించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని జై భీమ్ సంస్థల అధిపతి డాక్టర్ బరిగెల శివ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ మెడలు వంచైనా కార్మికులు వారి హక్కులను సాధించుకోవచ్చు గాని ఎవరు కూడా ప్రాణాలు తీసుకోకుండా సమయం పాటించాలని అన్నారు.



# కేయూలో ఇస్తారు అక్రమాలపై విచారణ ఉండవా.!

**పరీక్షల సమయంలో క్రీడలు నిర్వహించమన్నది ఎవరు**

**జనవరిలో అనుమతులు ఏప్రిల్లో క్రీడలు**

**కేయూ డీన్ ఎఫైర్స్ కార్యాలయం చేయవలసిన విధి విధానాలు ఏమిటి?**

**డీన్ అనే పోస్ట్ పూర్తిగా అకాడమిక్స్ కు సంబంధించింది**

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇస్తారు కమిటీలో ఎలాగూ సభ్యుడిగా ఉంటాడు**

**విద్యార్థుల వినతి పత్రాలకు విలువ లేదా**

**విశ్వవిద్యాలయాన్ని అవినీతిమయానికి అంట కడతారా**

**నాకేం సంబంధం లేదు వీసి రిజిస్ట్రార్లే నా పేరు కమిటీలో వేశారు......ఇస్తారి**


**ప్రస్తుతం స్టూడెంట్ డీన్ అఫైర్స్ ఆర్డర్ నా వద్ద లేదు**

**ఇస్తారి అధికార వ్యవహార శైలిపై సిబిఐ విచారణ జరిపించాలి**

**ఎవరి జీవిత చరిత్ర ఏంటో కాలమే నిర్ణయం చేస్తుంది**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో అవినీతి అక్రమాలను పెంపొందించేందుకు అవినీతి అక్రమాలు కలిగిన వ్యక్తులను అధికార పదవుల్లో కొనసాగిస్తే ఎలాంటి పరిస్థితులు నెలకొల్పబడతాయో ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయం దయనీయ పరిస్థితిని పరిశీలిస్తుంటే స్పష్టంగా తెలిసిపోతుంది.2018 నుండి 2022 వరకు హాస్టల్స్ డైరెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో ఇస్తారి అనే డైరెక్టర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని అప్పటి ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ జియాలజీ విభాగానికి చెందిన సీనియర్ విశ్రాంత ఆచార్యులు డేవిడ్ బృందంచే కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి విచారణ జరిపించి నివేదిక తప్పించుకున్నప్పటికీ నివేదిక ఆధారంగా బలమైన ఆధారాలు లభించినప్పటికీ తదుపరి చర్యలు తీసుకోకపోగా కమిటీ నివేదిక విశ్వవిద్యాలయంలో లేకుండా న్యాయం చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలని జై భీమ్ సంస్థ తీవ్రంగా హెచ్చరిస్తుంది.కమిటీ నివేదిక ఆధారాల కోసం జై భీమ్ సంస్థ తరఫున పలుమార్లు సమాచార హక్కు పత్రం కింద వినతిపత్రం సమర్పించిన పడుకుని ఇప్పటివరకు కమిటీ నివేదికను కాకుండా కార్యాలయంలో లేదంటూ అధికారు సమాధానం తెలుపడం ఏ విధంగా భావించాల్సి ఉంటుందో అవినీతికి పాల్పడిన అధికారి బహిరంగంగా లేఖ ద్వారా తెలపాల్సి ఉంది.ప్రస్తుతం కేయూ స్టూడెంట్ డీన్ అఫైర్స్ గా కొనసాగుతున్న ఇస్తారి ప్రస్తుత హాస్టల్స్ విచారణ కమిటీలో సభ్యుడిగా ఉంటూ తనపై వార్తలు వస్తుందన్న జై భీమ్ ప్రత్రిక పై కేయూ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ చేయించాను అంటూ సమాధానం ఇస్తున్నాడు.తన అవినీతిని తన క్రిమినల్ కేసుల చిట్టాను చీటింగ్ కేసు చుట్టాను నేరచరిత్ర చిట్టాను అక్రమాల చిట్టాను బయటపెడుతున్నందున జై భీమ్ సంస్థపై తీవ్రమైన అక్కసు వెళ్లగక్కుతున్న ఇస్తారి యూనివర్సిటీ ఉన్నతాధికారుల పేరు చెప్పుకొని పత్రికపై కేసులు పెట్టిస్తూ భయపెట్టాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో అంతే స్థాయిలో జై భీమ్ పత్రిక కూడా అవినీతి అధికారుల ఉద్యోగాలు ఊడే అంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని అక్క ఆధారాలతో వార్తలు రాస్తూనే ఉంటామని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.అదే సందర్భంలో ఇస్తారి వివరణ కోసం సంప్రదించగా మీ పేపర్ తో నేను మాట్లాడను ఈ అని సంబోధించింది నాపై న్యూస్ రాసేది మీరేనా క్రీడల నిర్వహణకు కేయూ వీసి అనుమతి ఇచ్చాడంటూ తెలిపాడు.రిజిస్ట్రారే ఫండింగ్ ఇవ్వడం జరిగిందని తెలుపుతున్నాడు.ఇదిలా ఉండగా కాకతీయ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్ అఫైర్స్ అనే అధికార పదవికి శ్రీకారం చుట్టిన కేయూ పరిపాలన అధికారులు కాకతీయ విశ్వవిద్యాలయ చట్టానికి విరుద్ధంగా పోస్టును క్రియేట్ చేశారని దానికి మామిడాల ఇస్తారి అనే వ్యక్తిని అధికార పదవిలో సంవత్సర కాలం పాటు కొనసాగించుటకు అధికారికంగా ఉత్తర్వులు మంజూరు చేసినారు. స్టూడెంట్ ఎఫైర్స్ లో ఆర్డర్స్ మంజూరు చేసిన అధికారులు ఆర్డర్స్ లో పొందుపరిచిన విధివిధానాలకు విరుద్ధంగా స్టూడెంట్ డీన్ అఫైర్స్ కార్యాలయం కేయూ నియమాలను విరుద్ధంగా కార్యక్రమాలు చేపడుతుంది అని విద్యార్థి సంఘాలు పలు రకాల విమర్శలు లేవనెత్తుతున్నారు. ఇదే సందర్భంలో మామిడాల ఇస్తారి అనే వ్యక్తి 2011 సంవత్సరంలో మహిళా వేధింపుల కేసులో జైలుకు వెళ్లి వచ్చారనేది కేయూ పోలీస్టేషన్లో నమోదు చేయబడిన ఎఫ్ఐఆర్ స్పష్టంగా తెలియజేస్తుంది. అదే పోలీస్ స్టేషన్లో పలు రకాల క్రిమినల్ చీటింగ్ నేరచరిత్ర సంబంధించిన కేసులు నమోదు చేయబడినాయని ఈ మధ్య కాలంలో విద్యార్థి సంఘాలు వీసీకి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. విద్యార్థులు ఇచ్చిన వినతి పత్రం మేరకు కేసును పున పరిశీలించి క్షేత్రస్థాయి చర్యలు చేపట్టవలసిన కేయూ పాలన అధికారులు విద్యార్థులు సమర్పిస్తున్న పలు వినతి పత్రాలను చెత్తబుట్టలో పారవేస్తూ విద్యార్థి సంఘాలను అవమాన పరుస్తున్నారని సంఘాల నేతలు వాపోతున్నారు.హాస్టల్స్ నియమాలకు విరుద్ధంగా జరిగిన అవినీతి పట్ల ఇప్పటివరకు కనీస చర్యలు చేపట్టకపోవడం ఆ వ్యక్తికే ఇంతటి వెసులుబాటును ఎందుకు కలిపిస్తున్నారు అంటూ నిరంతరం క్షేత్రస్థాయి విమర్శలు వస్తున్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రస్తుతం కొనసాగుతున్న హాస్టల్ అవినీతి కమిటీలో విద్యార్థులు సమర్పించిన వినతి పత్రంలోని పేరు గలిగిన వ్యక్తి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నాడని తెలిసినప్పటికీ మరల అతనినే కమిటీ సభ్యునిగా కొనసాగించి ఇంకా విద్యార్థుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విద్యార్థి సంఘాలు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఈ విషయంపై విచారణ కోసం ప్రస్తుత విచారణ కమిటీ సభ్యుడైన ఇస్తారిని అడగగా నాకేం సంబంధం లేదు అధికారులు విచారణ కమిటీలో తన పేరు పెట్టి విచారించమని తెలిపినట్లు చెప్పాడు. విద్యార్థులేమో అవినీతి అధికారిని కమిటీలో వేయవద్దని చెప్పినప్పటికీ అధికారులు మాత్రం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తినే కమిటీలో వేయడంలో అంతర్యం ఏమిటి అంటూ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అధికార హోదాలో అక్రమాలు అవినీతి మోసాలు నేరచరిత్ర కలిగిన కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తి అధికార హోదాలో జరిగిన అక్రమాలను అవినీతిని ప్రశ్నిస్తూ వార్తలు రాస్తే కేయూ పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టిస్తా అని బెదిరింపులకు దిగడం వెనకాల ఎవరి ప్రోద్బలం దాగి ఉందో విశ్వవిద్యాలయ ఉన్నత అధికారులు బహిరంగంగా వెల్లడించవలసి ఉంది జై భీమ్ లో వ్రాసిన ప్రతి వార్తలపై పోలీసు ఉన్నతాధికారులు సమక్షంలో యూనివర్సిటీ అధికారులకు ఆధారాలతో కూడిన సమాధానాలు తెలియజేయడానికి జై భీమ్ సంస్థ ఆహ్వానం పలుకుతుంది ఆధారాలను నిరూపించకపోతే ఏ శిక్షకైనా సిద్ధమంటూ సవాలు విసురుతున్నారు. ఆధారాలు నిరూపితమైతే బేషరతుగా సదరు ఉద్యోగి ఇస్తారిని ప్రభుత్వ అనుమతులతో శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని జై భీమ్ సంస్థ డిమాండ్ చేయడమైనది. కాకతీయ విశ్వవిద్యాలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తుల భరతం పట్టడానికి జై భీమ్ సంస్థ కంకణం కట్టుకున్నదని విద్యార్థుల సొమ్మును అక్రమంగా అవినీతిపరంగా స్వాహా చేసిన వ్యక్తులను శక్తులను అధికారులను ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదంటే తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం లక్షల కొద్ది జీతాలు చెల్లిస్తున్నప్పటికిని విద్యార్థుల సొమ్మును కాజేసిన మూర్ఖులను ఏమనాలో సభ్యసమాజమే నిర్ణయించుకోవాలి.ఏరోజు కైనా జై భీమ్ లో రాసిన వ్యాసాల సారాంశాలు అవినీతిపరులను అక్రమాలను కఠినంగా శిక్షలు పడేలా చేస్తాయని అలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులను వదిలే ప్రసక్తే లేదంటూ జై భీమ్ సంస్థ తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు.అసలే అవినీతిపరులు ఆపై జై భీమ్ సంస్థ పైనే రూపావుని ప్రకటిస్తామంటే అవినీతిని కక్కించేంతవరకు నిద్రపోమన్న సంగతిని మర్చిపోవద్దు.కేయూలో అవినీతి అక్రమాలకు మోసాలకు క్రిమినల్ నేర చరిత్రలకు పాల్పడుతున్న వ్యక్తులపై అధికారులపై సీసీఏ రూల్ 1965 ఆధారంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జైభీమ్ సంస్థ కోరుతుంది.






**యాంటీ ర్యాగింగ్ " కమిటీలో విచారణ చేసింది ఎవరు?**

# జీడబ్ల్యూఎంసీ 66వ డివిజన్‌లో నీటి కష్టాలు తారాస్థాయి - వీధుల్లోకి మహిళలు

**పోతారాజు కాలనీలో నీటి సంక్షోభం - అధికారుల నిర్లక్ష్యంపై కాలనీ వాసుల ఆగ్రహం**
**స్థానిక కార్పొరేటర్‌తో పాటు మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులపై ఆగ్రహావేశం**
**సమస్య పరిష్కారంలో కార్పొరేటర్ వైఫల్యం అంటూ ఆరోపణలు**
**డ్రైనేజీ సమస్యలతో పాటు త్రాగునీటి కష్టాలు తీవ్రం**
**సమస్య పరిష్కారం లేకపోతే జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరిక**




**హసన్‌పర్తి, 23 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని 66వ డివిజన్ పోతారాజు కాలనీలో త్రాగునీటి సమస్య అత్యంత తీవ్ర స్థాయికి చేరుకుంది. గత నెల రోజులుగా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు దినచర్యలు సాగించడం కూడా కష్టంగా మారింది. ముఖ్యంగా మహిళలు త్రాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఆవేదనతో గురువారం రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. కాలనీ మహిళల వివరాల ప్రకారం, మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిన విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా ఎలాంటి స్పందన లభించలేదని వాపోయారు. నగరానికి సమీపంలో ఉన్న డివిజన్‌లోనే ఈ స్థాయి నిర్లక్ష్యం కొనసాగడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. త్రాగునీరు వంటి ప్రాథమిక అవసరాన్ని కూడా సమయానికి అందించలేకపోవడం అధికార యంత్రాంగం వైఫల్యమని తీవ్రంగా విమర్శించారు. కొన్ని నెలలుగా మున్సిపల్, మిషన్ భగీరథ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమస్య పరిష్కారం కోరినా ఫలితం లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమై, బాధ్యతను అధికారులపై నెట్టివేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు సానుభూతి మాటలు చెప్పడం ప్రజలను మరింత ఆగ్రహానికి గురిచేస్తోందని కాలనీ వాసులు విమర్శించారు. త్రాగునీటి సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యలు కూడా తీవ్రమయ్యాయని, కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన, దోమల పెరుగుదల వంటి సమస్యలు పెరిగాయని తెలిపారు. ఇది ప్రజారోగ్యానికి ముప్పుగా మారే పరిస్థితి ఉందని హెచ్చరించారు. మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది ఎవరూ సమస్యపై స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ స్పందించకపోవడమే దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తూ ఆయనను ముట్టడించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు అధికారులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. వెంటనే త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తక్షణం జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను ఇకపై నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో జాతీయ రహదారిని దిగ్బంధం చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజల ఆవేదనను పరిగణలోకి తీసుకొని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

## పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి






**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గురుకులాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, పాఠశాలల పునఃప్రారంభానికి ముందే అన్ని మౌలిక వసతులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తాగునీరు, టాయిలెట్స్, సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, ఇంకుడు గుంతలు వంటి మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డీఈవో ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, డీడబ్ల్యూవో విశ్వజ, ఎంఈవోలు, ఇంజనీరింగ్ అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన పనులతో పాటు చిన్నపాటి పనులను కూడా నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన భవనాలకు రంగులు వేయడం, టాయిలెట్ నిర్మాణాలను వేగవంతం చేయడం వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసేందుకు సరైన ప్రదేశాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా శిథిలాలను తొలగిస్తున్నారని పేర్కొంటూ, అలాంటి వారిని అభినందించే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇంకా పనులు ప్రారంభించని చోట్ల వెంటనే ప్రారంభించి, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా ఉండాలని, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా బొమ్మలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అరుణ్ కుమార్, డీఈ రవీందర్, ఏఈ అజీజ్ ఖాన్, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ రావు, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు: కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టర్ డా. సత్య శారద గురువారం కలెక్టరేట్ ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ జీవో 252 ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్, ఐపిఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని కమిటీ సభ్యులకు సూచించారు. అక్రిడిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డు అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించే పాత్రికేయులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆమె పేర్కొన్నారు. 2026--2028 సంవత్సరాల కాలానికి నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందకుండా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ప్రేమలతతో పాటు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరామ్ రాంచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బోడిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా, బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.

## దివి నుంచి భువికి గంగా జలాన్ని తీసుకొచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**



లోక కల్యాణం కోసం దివి నుంచి భువికి పవిత్ర గంగాజలాన్ని తీసుకువచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ అధికారికంగా నిర్వహిస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సగరుల ఆశాజ్యోతి అయిన భగీరథ మహర్షి గంగను భూమికి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నలుబోల సతీష్, సగర సంక్షేమ అధ్యక్షుడు సీతా కమలాకర్ రావు, నెక్కొండ కిషన్, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, రాష్ట్ర సగర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, తాడిశెట్టి విద్యాసాగర్, అయోధ్య మంగనూరి రఘు, కోడిపాక గణేష్ కుమార్, కానిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.



## పింగిళి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం





**హన్మకొండ, 23 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వడ్డేపల్లి లోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ప్రముఖ ఆంగ్ల కవి, నాటక కర్త విలియం షేక్స్‌పియర్కు నివాళులు అర్పిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు షేక్స్‌పియర్ నాటకాలలోని ప్రసిద్ధ పంక్తులను వినిపిస్తూ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, షేక్స్‌పియర్ సాహిత్యం ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థానం సంపాదించిందని తెలిపారు. ఆంగ్ల భాషలో నైపుణ్యం సాధించడం ద్వారా విద్యార్థులు విశాల ప్రపంచంతో అనుసంధానం సాధించగలరని అన్నారు. ఆంగ్ల విభాగం బీఓఎస్ ఛైర్‌పర్సన్ మరియు హెచ్‌ఓడీ పి.డి. సుజాత మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తిని పెంచడంతో పాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. సిలబస్‌కు అతీతంగా సాహిత్య అధ్యయనం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని వివరించారు. అధ్యాపకులు డాక్టర్ బి. సువర్ణ, టి. రమేష్ కుమార్, పి. రామ్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి షేక్స్‌పియర్ రచనలలోని అంశాలను విశ్లేషిస్తూ వాటి ప్రాసంగికతను వివరించారు. ఆశయం, ప్రేమ, నైతిక విలువలు వంటి అంశాలు నేటి సమాజంలో కూడా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, విద్యార్థులు ఆంగ్ల సాహిత్యంపై మరింత ఆసక్తి కనబరిచారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని కళాశాల వర్గాలు తెలిపాయి.

## టీజీ ఎడ్ సెట్ -2026 నిర్వహణపై సమీక్ష సమావేశం



**హన్మకొండ, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి బుధవారం (ఏప్రిల్ 22) తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం లో టీజీ ఎడ్ సెట్ --2026 నిర్వహణ స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీజీ ఎడ్ సెట్ --2026 చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ ఎడ్ సెట్ --2026 కన్వీనర్ ప్రొఫెసర్ బి. వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం 34,142 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఇంకా రూ.250 మరియు రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుల సమర్పణకు గడువు కొనసాగుతున్నందున మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. సమావేశానికి హాజరైన చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డిని అధికారులు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. టీజీ ఎడ్ సెట్ నిర్వహణలో కన్వీనర్ మరియు బృందం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

## డిజిపిగా పదోన్నతి పొందిన అధికారులకు డీజీపీ శుభాకాంక్షలు

**హైద్రాబాద్, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



డిజిపిగా పదోన్నతి పొందిన అధికారులు మహేష్ భగవత్, అనిల్ కుమార్, శ్రీమతి స్వాతి లక్రా, వీవీ శ్రీనివాస రావు, శ్రీమతి చారు సిన్హా ఈ రోజు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి వారిని అభినందించి, కొత్త బాధ్యతల్లో మరింత ప్రతిభ కనబరిచి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అధికారులు కూడా తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు



**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు చకిలం ఉపేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలు, కోర్టు సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు న్యాయసేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం వంటి అంశాలపై చర్చించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. న్యాయవాదుల సంక్షేమం, కోర్టుల మౌలిక వసతుల పెంపు కోసం తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్‌తో పాటు సభ్యులను ఎంపీ అభినందించారు. వారు న్యాయవాదుల హక్కుల పరిరక్షణలో, ప్రజలకు మెరుగైన న్యాయసేవలు అందించడంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు లలిత కుమారి, సాంబశివరాజు తదితర కీలక సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కుల అహంకారానికి ముగింపు పలికి కులరహిత సమాజం నిర్మించాలి

అంకేశ్వరపు రామచంద్రరావు
మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు, మహనీయుల ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్




**కాజీపేట, ఏప్రిల్ 23, 2026 (జై భీమ్ న్యూస్)**

మహనీయుల మాసాన్ని పురస్కరించుకొని కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులరహిత సమాజ సాంస్కృతిక ఉత్సవాలు నగరంలోని కాళోజి సెంటర్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షత వహించగా, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అంకేశ్వరపు రామచంద్రరావు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయులు కుల వివక్ష నిర్మూలనకు చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో యువతకు చట్టపరంగా ఉన్న హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 18 నుండి 20 సంవత్సరాల మధ్య ఉన్న యువత తమ ఇష్టప్రకారం వివాహం చేసుకునే స్వేచ్ఛ ఉన్నప్పటికీ, కుల అహంకార హత్యలు ఇంకా కొనసాగుతుండటం ఆందోళనకరమని తెలిపారు. ప్రేమ వివాహాలను కులం పేరుతో వ్యతిరేకిస్తూ హింసకు పాల్పడే సంఘటనలు సమాజానికి మచ్చగా నిలుస్తున్నాయని అన్నారు. కుల వివక్షలు లేని సమాన హక్కులతో కూడిన సమాజ నిర్మాణం అత్యవసరమని, యువత ముందుకు వచ్చి కులరహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన సామాజిక మార్పు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, చర్చలు నిర్వహించగా, సమాజంలో సమానత్వం, సోదరభావం పెంపొందించాల్సిన అవసరాన్ని పాల్గొన్నవారు ప్రస్తావించారు. కార్యక్రమం చివరలో మహనీయులకు నివాళులు అర్పించి, వారి ఆశయాలను కొనసాగించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## వరంగల్ కమిషనరేట్‌లో ఇద్దరు ఎస్ఐలు సస్పెన్షన్

**వరంగల్, 23 ఏప్రిల్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లపై వచ్చిన ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో వారిని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ రవి కుమార్‌తో పాటు ప్రస్తుతం సి.ఏ.ఆర్ విభాగంలో అటాచ్డ్‌గా ఉన్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టగా, వాటిలో నిజం ఉన్నట్లు తేలింది. దీంతో క్రమశిక్షణా చర్యలలో భాగంగా ఇద్దరు ఎస్ఐలను సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగా భద్రకాళీ దేవస్థానంలో ఐదవ రోజు కళ్యాణ బ్రహ్మోత్సవాలు





**వరంగల్, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఐదవ రోజుకు చేరుకొని భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి నిత్యాహ్నిక పూజలు నిర్వహించి, చతుస్థానార్చన అనంతరం సూర్యప్రభ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. సాయంకాలం హంస వాహనంపై అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. శాస్త్రాలలో జయచంద్ర దివాకరనేతధలే అని అమ్మవారిని స్తుతిస్తారని, సూర్యచంద్రులను నేత్రములుగా ధరించిన జగన్మాత సమస్త జీవుల జీవితాన్ని నియంత్రిస్తుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. సూర్యప్రభ వాహన సేవను దర్శించిన భక్తులకు ఆరోగ్యం, కీర్తి, ప్రతిష్ఠలు కలుగుతాయని, నేత్ర సంబంధిత సమస్యలు తగ్గి అంతరదృష్టి, బాహ్యదృష్టి మెరుగుపడతాయని వివరించారు. అలాగే హంస వాహనం జ్ఞానానికి ప్రతీకగా భావించబడుతుందని, హంస క్షీరనీర న్యాయం ద్వారా సత్యాన్ని గ్రహించే శక్తిని సూచిస్తుందని తెలిపారు. హంస వాహన సేవను దర్శించిన వారికి వివేకం, ధర్మాధర్మ విచక్షణ పెరుగుతుందని పేర్కొన్నారు. గురువారం కార్యక్రమాలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉభయదాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె అశోక్, వరంగల్ మహానగర అధ్యక్షుడు బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి పులిరాజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం జరిగిన హంస వాహన సేవకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు మోతుకూరి రామేశ్వరరావు, చైర్మన్ వెన్నంపెల్లి జగన్మోహన్ శర్మ మరియు ఇతరులు ఉభయదాతలుగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.

## కాజీపేటలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం

**కాజీపేట / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేటలో హజ్ చైర్మన్ కూసుర్ పాషా నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని, ముఖ్యంగా కాజీపేట ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా కాజీపేట ప్రజలు పలు ప్రాథమిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను దశలవారీగా పరిష్కరించామని తెలిపారు. ముఖ్యంగా దర్గా రైల్వే ట్రాక్ పక్కన ఉన్న దారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఒక ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. కాజీపేట, సోమిడి, దర్గా ప్రాంతాలు ఇప్పటికీ గ్రామీణ వాతావరణంలోనే ఉన్నాయని, అందుకే ఆ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని వివరించారు. తనపై మరియు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. గత పది సంవత్సరాలలో ఎన్ని నిధులు తెచ్చారో, తాను ఎమ్మెల్యేగా అయ్యాక ఎంత అభివృద్ధి నిధులు తీసుకొచ్చానో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రాంతం పేరు, మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలపై విమర్శలు గుప్పిస్తూ, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేక విమర్శలకే పరిమితమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని, కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. కాజీపేటలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. శ్మశానవాటికకు రహదారి నిర్మాణం కోసం స్థానిక పెద్దలు, కూసుర్ పాషాతో కలిసి కేవలం 10 రోజుల్లో పనులు ప్రారంభించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గత పదేళ్లలో వచ్చిన నిధుల కంటే తమ ప్రభుత్వం రెట్టింపు నిధులు తీసుకువచ్చిందని స్పష్టం చేశారు. కాజీపేట దర్గా రోడ్డును హైవే ప్రమాణాలతో అభివృద్ధి చేశామని పేర్కొన్న ఎమ్మెల్యే, బస్టాండ్, డివిజన్ పేర్లతో గతంలో జరిగిన అవినీతిని ప్రజలు గుర్తించాలన్నారు. వరంగల్ జిల్లాలో ఆర్టీసీ వ్యవస్థను ప్రైవేటీకరణ చేసినవారే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించిన ఎమ్మెల్యే, గతంలో జరిగిన అవినీతిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సొమ్మును దోచుకున్న ప్రతి పైసాను తిరిగి రాబట్టే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కాజీపేట దర్గా ప్రాంతాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.



## మత్తు ద్రవ్యాలు - బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**ములుగు జిల్లా/ ఏటూరునాగారం, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**






ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ)లో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని టీజీ టిడబ్ల్యూఆర్ఎస్ స్పోర్ట్స్ (బాయ్స్), జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మత్తు మాదకద్రవ్యాల నిషేధం, బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిణి ఈపీ ప్రేమలత మాట్లాడుతూ మత్తు మాదక ద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. యువత క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అవలంబించి, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి సెలవుల్లో అనవసర కార్యకలాపాలకు దూరంగా ఉండి, కొత్త విషయాలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వడదెబ్బ నుంచి జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. పోషణ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా పోషకాహారం ప్రాముఖ్యతను కూడా వివరించారు. సభాధ్యక్షత వహించిన డీసీపియూ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ "బాల్య వివాహం -- బ్రతుకు ఆగం" కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలు, వాటిపై చట్టపరమైన చర్యలను వివరించారు. ఎవరైనా పిల్లలు ఆపదలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వకంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎన్. స్వప్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బాలల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. "భేటీ బచావో -- భేటీ పడావో" కార్యక్రమం ద్వారా బాలికల విద్య, సంరక్షణ, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. చివరగా విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు వాసం సాంబశివరావు, బానోత్ రాజు నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఘటన స్థలాన్ని పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**నర్సంపేట, 23 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ డిపోకు చెందిన ఓ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన తీరుపై సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, నర్సంపేట ఏసీపీలు జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, సీఐలు శ్రీనివాస్, సాయి రమణ, దుగ్గొండి ఎస్ఐ రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సమ్మె విరమించాలి

## - మంత్రిమండలి విజ్ఞప్తి


**హైద్రాబాద్, 23 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెను వెంటనే విరమించాలని రాష్ట్ర మంత్రిమండలి విజ్ఞప్తి చేసింది. కార్మికుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేసింది. కార్మిక సంఘాలు చర్చలకు రావాలని ఆహ్వానిస్తూ, ఈ రోజు (శుక్రవారం) కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందానికి సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆర్టీసీ సమ్మెపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, సంఘాలతో చర్చలు జరిపి పరిష్కారం కనుగొనాలని సీఎం సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును కూడా మంత్రివర్గం పరిశీలించింది. కమిషన్ నియామకం చట్టబద్ధమని, రాజ్యాంగబద్ధమని హైకోర్టు అభిప్రాయపడిందని అడ్వకేట్ జనరల్ వివరించారు. ఈ అంశంపై న్యాయ నిపుణులతో చర్చించి తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు రూ. 8,000 కోట్లు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిధులను సమీకరించాలని నిర్ణయించారు. ఆర్థిక వనరుల సమీకరణలో భాగంగా ప్రజాప్రతినిధుల జీతాల్లో 50 శాతం తగ్గించి, ఆ నిధులను రిటైర్డ్ ఉద్యోగులకు మళ్లించే ప్రతిపాదనకు మంత్రివర్గం సమ్మతి తెలిపింది. అలాగే, రిసోర్స్ మొబిలైజేషన్ కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మరియు రిటైర్డ్ ఉద్యోగ సంఘాలతో వెంటనే చర్చలు జరపాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని గచ్చీబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 76 ఎకరాల్లో 64 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో 21 రకాల క్రీడల కోసం సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంథని నియోజకవర్గంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణను పూర్తి చేయాలని, అలాగే మంచిర్యాల జిల్లా హాజీపూర్ పరిధిలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ఇంటిగ్రేటెడ్ అక్వా పార్క్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయాలను మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇకపోతే మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విడిగా మీడియాతో మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికులు సంయమనం పాటించాలని, ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంలో ఆత్మబలిదానాలకు పాల్పడకూడదని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రులు కార్మికులకు సూచించారు.




# కేయూలో ఓఎస్డి పోస్టు తొలగించాలి





**ఇప్పటికే రెండు పోస్టులు ఉన్న ఆచార్య వెంకటరామిరెడ్డికి అదనపు బాధ్యతలు అవసరమా?**

**అకుట్ అధ్యక్షుడిగా ఉంటూ ఓఎస్డి పదవిలో కొనసాగడానికి వీలు లేదు**

**కేయూలో ఎప్పుడు లేని పదవులను కావాలని పుట్టిస్తున్నారు**

**పరిశోధక విద్యార్థులు సుమన్, తిరుపతి, రాజారాం**

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ యూనివర్సిటీలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ) పోస్టు నియామకం అనవసరమని, అది విద్యార్థులకు గానీ, యూనివర్సిటీ పరిపాలనకు గానీ ఓఎస్డీ వల్ల ఎలాంటి స్పష్టమైన ప్రయోజనం కలిగించదని రెండు రోజుల క్రితం కేయూ విసిని పరిశోధక విద్యార్థులు కలిసిన నేపథ్యంలో నిన్న వీసీ డెసిషన్ చెప్తారని అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ కి వెళ్ళిన సందర్భంగా వీసీ లేనిచో, రిజిస్ట్రార్ నీ కలిసి ఓఎస్డీ పోస్ట్ వెంటనే రద్దు చేయాలని లేనిచో రాబోయే రోజుల్లో యూనివర్సిటీ మొత్తం పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. పరిశోధక విద్యార్థులు సుమన్,తిరుపతి, రాజారాం వారు మాట్లాడుతూ, గతంలో విద్యార్థి సంఘాల ఆందోళనల ఫలితంగా ఓఎస్డీ నియామకాన్ని అధికారులు నిలిపివేశారని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు మళ్లీ అదే పోస్టును పునరుద్ధరించడం వెనుక ఉద్దేశం ఏమిటో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. యూనివర్సిటీకి అవసరం లేని పదవులను సృష్టించడం వల్ల పరిపాలనలో గందరగోళం పెరగడమే తప్ప, ఎలాంటి అభివృద్ధి జరగదని వారు పేర్కొన్నారు. అలాగే, వివాదాస్పదంగా భావించబడుతున్న కొంతమంది ప్రొఫెసర్లకు అదనపు బాధ్యతల రూపంలో ఈ పోస్టును ఇవ్వడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడ్డారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు పదేపదే ఉన్నత పదవులు కేటాయించడం సమానత్వ సూత్రాలకు విరుద్ధమని, ఇది యూనివర్సిటీలో అసంతృప్తిని పెంచుతుందని తెలిపారు. ఓఎస్డీ పోస్టును నియమించాల్సి వస్తే అది ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే అవసరం అవుతుందని, ప్రస్తుతం అలాంటి అత్యవసర పరిస్థితులు యూనివర్సిటీలో లేవని స్పష్టం చేశారు. అదేవిధంగా, రిజిస్ట్రార్ వంటి ముఖ్యమైన పరిపాలనా పదవుల అధికారాన్ని తగ్గించే ఉద్దేశంతో ఈ నియామకం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఒకవేళ ఓఎస్డీ పోస్టును కొనసాగించాలనుకుంటే, ఆ స్థానంలో న్యాయ పరిజ్ఞానం కలిగిన నిపుణుడిని నియమించి, యూనివర్సిటీకి సంబంధించిన కోర్టు కేసులను సమర్థవంతంగా విశ్లేషించి, వేగంగా పరిష్కరించే దిశగా ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. కానీ ప్రస్తుత నియామకాలలో ఈ అంశాలను పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. వెంటనే ఓఎస్డీ పోస్టును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మ(రి.మహేష్, రాణా పాల్గొన్నారు. విద్యార్థులు చేస్తున్న ఆరోపణల పట్ల ప్రస్తుత ఓ ఎస్ డి ఆచార్య వెంకటరామిరెడ్డిని, జై భీమ్ ప్రతినిధి శ్రీకాంత్ హన్మకొండ వివరణ కోరగా, ఓఎస్‌డి స్పందిస్తూ ఇంతకన్నా ఉన్నతమైన పదవులు చేయడం జరిగిందని పదవులు తనకు కొత్తేమీ కాదని తెలపడంతో పాటు విసి బాధ్యతలు అప్పగించినందుననే ఓఎస్డి పదవిని స్వీకరించానని తెలిపారు ఇప్పటివరకు తనకు అప్పగించిన బాధ్యతలను మాత్రమే నిర్వహిస్తున్నానని తెలిపారు.

# కోర్టు ఆదేశాలతో ఆటోలోనే సాక్ష్యం రికార్డు

**నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిన యువ న్యాయవాది అచ్యుత్**

**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

ఓ కేసు విచారణలో భాగంగా కీలక సాక్ష్యాన్ని నమోదు చేయాల్సిన సందర్భంలో, జూనియర్ సివిల్ జడ్జి తనకు కలిగిన అధికారాన్ని వినియోగిస్తూ ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సాక్షి వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉండటంతో, విచారణ ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు అడ్వకేట్ కమిషనర్‌గా యువ న్యాయవాది యలగాల అచ్యుత్ రావును నియమించారు. ఈ మేరకు కోర్టు ఆవరణంలోనే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి, ఆటోలో వచ్చిన వృద్ధురాలిని అదే వాహనంలో కూర్చోబెట్టి అచ్యుత్ రావు సాక్ష్యాన్ని నమోదు చేశారు. వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రశ్నలు అడిగి సమాధానాలు నమోదు చేయడం ప్రత్యేకంగా నిలిచింది. సాధారణంగా కోర్టు హాజరు కావాల్సిన పరిస్థితుల్లో ఇలాంటి చర్యలు అరుదుగా కనిపిస్తాయి. అయితే న్యాయవ్యవస్థలో మానవతా దృక్పథంతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంత ముఖ్యమో ఈ ఘటన స్పష్టం చేసింది. కోర్టు విధులు కేవలం నిబంధనలకే పరిమితం కాకుండా, పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకోవచ్చని ఈ చర్య ఉదాహరణగా నిలిచింది. ఈ సందర్భంగా విధి నిర్వహణలో నిబద్ధత, కర్తవ్యబోధతో వ్యవహరించిన అచ్యుత్ రావును సీనియర్ న్యాయవాదులు అభినందించారు. న్యాయవృత్తిలో ఇలాంటి సేవా భావం అవసరమని, భవిష్యత్‌లో కూడా ఇలాగే ప్రజలకు సహాయపడాలని సూచించారు. ఈ ఘటన న్యాయవ్యవస్థలో మానవతా విలువలకు, న్యాయసేవలో నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.




# నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణునలు.


# పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?



పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %ఓ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఈ చిన్న చిన్న అలవాట్లతో పిల్లల జ్ఞాపకశక్తి పెరుగుతుంది..!



పిల్లలు చదివిన విషయాలను సులభంగా గుర్తుంచుకోవాలంటే సరైన అభ్యాస పద్ధతులు అనుసరించాలి. జ్ఞాపకశక్తిని పెంచే కొన్ని ముఖ్యమైన వ్యూహాలు ఉన్నాయి. వీటిని పాటించడం వల్ల చదువు మరింత ప్రభావవంతంగా మారుతుంది. చురుకైన అభ్యాసం, విజువల్ లెర్నింగ్, మైండ్ మ్యాప్స్, ఫ్లాష్‌కార్డ్స్ వంటివి పిల్లల మెదడు పనితీరును మెరుగుపరిచి ఎక్కువ కాలం గుర్తుంచుకునేలా చేస్తాయి. పిల్లలు చదివిన విషయాలను సులభంగా గుర్తుంచుకోవాలంటే సరైన అభ్యాస పద్ధతులు అవసరం. కొన్ని సాధారణ అలవాట్లు మెదడు పనితీరును మెరుగుపరచి, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. సమర్థవంతమైన అభ్యాసం కోసం జ్ఞాపకశక్తిని మెరుగుపర్చే వ్యూహాలను అనుసరించడం చాలా అవసరం. చురుకైన అభ్యాసం, విజువలైజేషన్, చిన్న గుర్తింపు పదాలు వంటివి చదివిన విషయాలను మెదడులో నిలుపుకోవడానికి సహాయపడతాయి. ఈ పద్ధతులు చదువును మరింత సమర్థవంతంగా, ఆనందదాయకంగా మార్చేస్తాయి. నిత్యం ఒక నిర్దిష్ట సమయాన్ని చదువుకు కేటాయించడం వల్ల పిల్లలు క్రమశిక్షణతో చదువుకునే అలవాటు పెంచుకుంటారు. ఇది విషయాలను సులభంగా గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా చదివితే మేమరీ పవర్ మెరుగుపడుతుంది. క్లిష్టమైన విషయాలను చిన్న పదాలతో, ప్రాసలతో లేదా గుర్తించదగిన విధంగా రూపొందించుకోవడం వల్ల పిల్లలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. మానసిక ఉపాయాలు, గుర్తింపు పదాలు విద్యార్థులకు చదివిన విషయాలను మరింత సులభంగా గుర్తుంచుకునేలా చేస్తాయి. చర్చలు, బోధన, ఆచరణాత్మక పద్ధతులు పిల్లల చదువును మరింత ప్రభావవంతంగా మారుస్తాయి. చురుకైన అభ్యాసం ద్వారా పిల్లలు ఎక్కువ కాలం విషయాలను గుర్తుంచుకోవచ్చు. ఇతరులకు నేర్చుకున్న విషయాలను బోధించడం మరింత మేలు చేస్తుంది. ఒకేసారి ఎక్కువ విషయాలను చదవడం కన్నా, చిన్న చిన్న ముక్కలుగా విభజించి చదివితే మెదడు వాటిని సులభంగా గుర్తుంచుకోగలదు. దీనిని చంకింగ్ అనే వ్యూహంగా పిలుస్తారు. ఇది ఎక్కువ సమాచారం మెదడులో నిల్వ ఉండేలా చేస్తుంది. ఫ్లాష్‌కార్డ్స్ ద్వారా ముఖ్యమైన విషయాలను పిల్లలు సులభంగా గుర్తుంచుకోవచ్చు. ముఖ్యమైన సమాచారాన్ని చిన్న కార్డులపై రాసి తరచూ పునర్వ్యమర్శ చేయడం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. పిల్లలు విజువల్‌గా ఆలోచించేలా ప్రోత్సహించాలి. మైండ్ మ్యాప్స్, చిత్రాలు, గమనికలు వంటివి ఉపయోగించడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చదివిన విషయాలను ఒక కథలా మానసికంగా ఊహించుకోవడం అవగాహన పెంచుతుంది. తరచూ పునర్వ్యమర్శ చేయడం ద్వారా పిల్లలు నేర్చుకున్న విషయాలను ఎక్కువ కాలం గుర్తుంచుకోవచ్చు. స్పేస్డ్ రిపిటిషన్ అనే పద్ధతి ద్వారా చదివిన అంశాలను సమయానుసారం మళ్లీ మళ్లీ పునర్వ్యమర్శ చేయాలి.నిద్ర, సరైన ఆహారం, వ్యాయామం మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఆరోగ్యంగా ఉండే పిల్లలు ఎక్కువ ఏకాగ్రతతో చదవగలుగుతారు. మంచి జీవనశైలి మెదడు చురుకుగా ఉండేలా చేస్తుంది. ఈ అలవాట్లు పిల్లలకు చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. సరైన పద్ధతులను పాటిస్తే పిల్లలు మరింత ప్రభావవంతంగా అభ్యసించగలరు.


# కంది పప్పు అసలైనదేనా?

చాలా మంది ఇష్టంగా తినే వంటకాల్లో పప్పుచారు, సాంబారు ముఖ్యమైనవి. ఇవి లేకుండా ఏ ఇంట్లోనూ భోజనం పూర్తి కాదు. అందువల్ల, చాలా మంది వంటలు తయారు చేయడానికి కంది పప్పును ఉపయోగిస్తుంటారు. ఇందులో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో వంటకాలకు ఎక్కువగా ఉపయోగించే పదార్థాల్లో కందిపప్పు ఒకటి. దీనితో తయారు చేసిన రసం, సాంబారు లేకుండా ఏ ఇంట్లోనూ భోజనం పూర్తి కాదు. అందువల్ల, చాలా మంది వంటలు తయారు చేయడానికి కంది పప్పును ఉపయోగిస్తుంటారు. ఇందులో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో కొంతమంది వ్యాపారులు అధిక లాభాలకు అలవాటుపడి రసాయనిక రంగు వేసిన కల్తీ పప్పును అమ్ముతున్నారు. ఈ రంగు పప్పుధాన్యాలను తినడం వల్ల అనేక ఆరోగ్య దుష్ప్రభావాలు ఉంటాయి. అందువల్ల పప్పు కొనడానికి ముందు దాని స్వచ్ఛతను తనిఖీ చేయడం చాలా ముఖ్యం. నకిలీ పప్పును గుర్తించడానికి ఇక్కడ చిట్కాలు ఉన్నాయి. సహజ కంది పప్పు పరిమాణంలో చిన్నగా, లేత పసుపు రంగులో ఉంటుంది. హైబ్రిడ్ కాయధాన్యాలు తక్కువ పోషక విలువలను కలిగి ఉంటాయి. పరిమాణంలో పెద్దవిగా ఉంటాయి. మార్కెట్లో కంది పప్పు కొనే ముందు చేయవలసిన పని వాటిని మీ చేతిలో వేసి రుద్దడం. ఇలా రుద్దినప్పుడు పప్పు గోధుమ రంగులోకి మారితే అది కల్తీ అని అర్థం. రంగు మారకపోతే అది స్వచ్ఛమైనదని ఖచ్చితంగా చెప్పవచ్చు. కంది పప్పు నిజమైనదో కాదో తెలుసుకోవడానికి మరో టెస్ట్ కూడా చేయవచ్చు. గోరువెచ్చని నీటిలో ఐదు నిమిషాల పాటు కాసింత కంది పప్పు నానబెట్టాలి. నీరు పసుపు రంగులోకి మారితే, ఈ పప్పు కల్తీ అని అర్థం చేసుకోవాలి. పప్పు స్వచ్ఛతను పరీక్షించడానికి హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని కూడా ఉపయోగించవచ్చు. ఒక టేబుల్ స్పూన్ కంది పప్పుని నీటిలో కలపాలి. దానికి రెండు చుక్కల హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలపాలి. ఈ సమయంలో పప్పు వేరే రంగులోకి మారితే అది కల్తీ అని అర్థం. నకిలీ పప్పు కూడా చౌక ధరకు లభిస్తుంది. అందువల్ల శుభ్రమైన, మధ్యస్థ పరిమాణంలో ఉన్న పప్పు ధాన్యాలను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధరకు అమ్ముతుంటే, దాని నాణ్యత బాగాలేదని అర్థం చేసుకుని.. దానిని కొనుగోలు చేయకుండా జాగ్రత్త తీసుకోవాలి.



# ఈ అలవాటును వెంటనే మానుకోండి..!

గోళ్లు కొరకడం చాలా మందికి అలవాటుగా మారింది. కానీ జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ అలవాటు అనేక ప్రతికూల ప్రభావాలను కలిగించవచ్చు. శని గ్రహానికి సంబంధించి గోళ్లు కొరికే అలవాటు శని దోషాన్ని పెంచే అవకాశం ఉంది. ఇది ఆర్థిక, ఆరోగ్య, మానసిక సమస్యలకు కారణం అవుతుందని జ్యోతిష్యులు చెబుతున్నారు. గోళ్లు కొరికే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇది చిన్నపిల్లలు మాత్రమే కాదు.. పెద్దల్లో కూడా కనిపించే సమస్య. అయితే జ్యోతిషశాస్త్రం ప్రకారం ఈ అలవాటు శని గ్రహాన్ని బలహీనపరుస్తుందని చెబుతారు. ఎందుకంటే శనిని గోళ్లకు సంబంధించిన గ్రహంగా పరిగణిస్తారు. జ్యోతిషశాస్త్రం ప్రకారం.. ఒక వ్యక్తి గోళ్లు కొరికితే అతని జాతకంలో శని దోషం ఏర్పడుతుంది. అంటే శనికి సంబంధించి ప్రతికూల ప్రభావం ఆ వ్యక్తిపై పడుతుంది. శని బలహీనపడితే జీవితంలో అనేక ఆటంకాలు, ఆర్థిక సమస్యలు, మానసిక ఒత్తిడి పెరుగుతాయి. జ్యోతిషశాస్త్రంలో శనిని గోళ్లు, ఎముకలతో సంబంధం ఉన్న గ్రహంగా చూస్తారు. అలాంటి పరిస్థితిలో గోళ్లు కొరికితే శని మరింత బలహీనపడుతుంది. దీని ప్రభావంగా ఉద్యోగ జీవితం, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు ప్రభావితమవుతాయి. గోళ్లు కొరకడం వల్ల శని మాత్రమే కాదు.. రాహువు, కేతువుల ప్రభావం కూడా పడుతుంది. వీటి కారణంగా వ్యక్తి అనేక అనుకోని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనారోగ్యం, మానసిక ఒత్తిడి, ఆత్మవిశ్వాసం కోల్పోవడం వంటి పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంది. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం గోళ్లు కొరకడం వల్ల సూర్య గ్రహం బలహీనపడుతుంది. సూర్యుడు అధికారం, పరిపాలన, గౌరవాన్ని సూచించే గ్రహం. ఇది దెబ్బతింటే, వ్యక్తికి కెరీర్‌లో అవరోధాలు ఎదురవుతాయి. వ్యాపారం, ఉద్యోగం కోల్పోవడం, ఇతరులను ప్రభావితం చేసే స్థాయిని కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. గోళ్లు కొరకడం వల్ల లక్ష్మీదేవికి కోపం వస్తుందని చెబుతారు. లక్ష్మీదేవి సంపదకు సూచిక. గోళ్లు కొరికే అలవాటు ఉంటే ఇంటి శ్రేయస్సు దెబ్బతింటుందని నమ్ముతారు. దీని వల్ల ఆర్థిక సమస్యలు పెరిగే అవకాశముంటుంది. గోళ్ళను కొరకడం వల్ల వ్యక్తి ఆర్థికంగా నష్టపోతాడని, డబ్బు నిలవదని కొన్ని విశ్వాసాలు చెబుతున్నాయి. అలాంటి అలవాట్లు ఉండకూడదని పెద్దవారు సలహా ఇస్తారు. ఇది ఆరోగ్యపరమైన సమస్యలకు కూడా దారితీస్తుంది. గోళ్లు కొరికే అలవాటు ఆరోగ్యానికి మాత్రమే కాదు.. జ్యోతిష్య పరంగా కూడా అనేక ప్రతికూల ప్రభావాలను కలిగించవచ్చని చెబుతారు. శని, రాహు, కేతువుల బలహీనత, ఆర్థిక ఇబ్బందులు, కెరీర్‌లో ఆటంకాలు వంటి సమస్యలు రావచ్చు. అందువల్ల ఈ అలవాటును నివారించడం మంచిది.



# ఇంట్లోనే చిల్లీ ఎగ్స్ రెసిపీని చేయండి..!

ఎగ్స్ తో చేసే వంటకాల్లో చిల్లీ ఎగ్స్ చాలా ప్రత్యేకమైనది. ఇది ఘాటుగా, క్రిస్పీగా, రెస్టారెంట్ స్టైల్‌లో రుచికరంగా ఉంటుంది. కొద్దిపాటి చిట్కాలు పాటిస్తే ఇంట్లోనే రెస్టారెంట్ రుచిని ఆస్వాదించొచ్చు. ఈ రెసిపీ పిల్లలు, పెద్దలందరికీ నచ్చేలా ఉంటుంది. ఎగ్ వంటకాలలో చిల్లీ ఎగ్స్ ఒక ప్రత్యేకమైన వంటకం. గుడ్లతో ఎన్నో రకాల రుచికరమైన వంటకాలు చేయవచ్చు, అయితే రెస్టారెంట్ స్టైల్లో తయారుచేసే చిల్లీ ఎగ్స్ అయితే మరింత ఘాటుగా, రుచిగా ఉంటుంది. ఇంట్లోనూ అదే రుచిని పొందాలంటే కొన్ని చిన్న చిట్కాలను పాటిస్తే చాలు. ఈ రుచికరమైన వంటకాన్ని ఓసారి ప్రయత్నిస్తే పిల్లలతో పాటు పెద్దలకూ కూడా ఎంతో నచ్చుతుంది. గుడ్ల మిశ్రమం కోసం కావాల్సిన పదార్థాలు:గుడ్లు - 6/ మైదా పిండి - 1.5 టేబుల్ స్పూన్/కార్న్ ఫ్లోర్ - 1 టేబుల్ స్పూన్/నీరు - 4-5 టేబుల్ స్పూన్లు/పచ్చిమిర్చి తరుగు - 1 టీస్పూన్/కారం - టీస్పూన్/ఉప్పు - రుచికి సరిపడా/చిల్లీ ఎగ్స్ ఫ్రై కోసం కావాల్సిన పదార్థాలు: నూనె - 4 టేబుల్ స్పూన్లు/అల్లం తరుగు - టేబుల్ స్పూన్/వెల్లుల్లి తరుగు -టేబుల్ స్పూన్/ఉల్లిపాయ తరుగు -4 టేబుల్ స్పూన్లు/పచ్చిమిర్చి చీలికలు - 2/%క్యాప్సికం ముక్కలు - కప్పు/చిల్లీ సాస్ / షెజ్వాన్ సాస్ - 1 టేబుల్ స్పూన్/రెడ్ చిల్లీ సాస్ -1 టేబుల్ స్పూన్/గ్రీన్ చిల్లీ సాస్ - 1 టేబుల్ స్పూన్/ వేడి నీళ్లు - కప్పు/డార్క్ సోయా సాస్ - 1 టీస్పూన్/వెనిగర్ - 1 టీస్పూన్/మిరియాల పొడి - 1 టీస్పూన్/అరోమాటిక్ పౌడర్ - 1 టీస్పూన్/వైట్ పెప్పర్ పౌడర్ - టీస్పూన్/చక్కెర - 1 టీస్పూన్/ ఉప్పు -రుచికి సరిపడా/ కొత్తిమీర తరుగు- అలంకరణ కోసం తయారీ విధానం: ముందుగా ఒక గిన్నెలో గుడ్లను పగలగొట్టి వేసుకోవాలి. అందులో పచ్చిమిర్చి తరుగు, కారం, ఉప్పు వేసి బాగా బీట్ చేయాలి. ఈ మిశ్రమాన్ని స్టీమ్ చేసుకోవాలి కాబట్టి ముందుగా ఒక కేక్ టిన్ తీసుకుని నెయ్యి లేదా నూనెతో గ్రీస్ చేయాలి. ఇందులో గుడ్ల మిశ్రమాన్ని పోసి సిద్ధం చేసుకోవాలి. స్టీమ్ చేయడం కోసం పెద్ద గిన్నెలో రెండు గ్లాసుల నీరు పోసి స్టాండ్ ఉంచాలి. ఈ స్టాండ్ పై కేక్ టిన్ పెట్టి గిన్నెకు మూత పెట్టి హై ఫ్లేమ్‌లో 15 నిమిషాలు స్టీమ్ చేయాలి. పూర్తిగా ఉడికిన తర్వాత మిశ్రమాన్ని చల్లబరచి, టిన్ నుంచి బయటకు తీసి చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఒక గిన్నెలో మైదా, కార్న్ ఫ్లోర్ వేసి కొద్దికొద్దిగా నీరు పోసి మిశ్రమాన్ని బాగా కలపాలి. ఇది చాలా మందంగా లేకుండా.. మరీ పల్చగా కూడా కాకుండా ఉండాలి. ఇప్పుడు స్టవ్‌పై ఒక పాన్ పెట్టి నూనె వేడిచేయాలి. స్టీమ్ చేసిన గుడ్ల ముక్కలను పిండిలో ముంచి వేడి నూనెలో వేయాలి. ఇవి గోల్డెన్ బ్రౌన్, క్రిస్పీగా అయ్యాక బయటకు తీసి ఉంచుకోవాలి. ఇప్పుడు స్టవ్‌పై పాన్ పెట్టి నాలుగు టేబుల్ స్పూన్లు నూనె వేడిచేయాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు వేసి బాగా వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి చీలికలు, క్యాప్సికం ముక్కలు వేసి వేయించాలి. అవి కాస్త మెత్తబడిన తర్వాత చిల్లీ సాస్, షెజ్వాన్ సాస్, రెడ్ చిల్లీ సాస్, గ్రీన్ చిల్లీ సాస్, వేడి నీరు వేసి బాగా కలపాలి. సాసులు కాస్త చిక్కబడిన తర్వాత డార్క్ సోయా సాస్, వెనిగర్, మిరియాల పొడి, అరోమాటిక్ పౌడర్, వైట్ పెప్పర్, చక్కెర, ఉప్పు వేసి స్టవ్ హై ఫ్లేమ్‌లో ఉంచి కలపాలి. చివరగా క్రిస్పీగా ఫ్రై చేసిన గుడ్ల ముక్కలు ఇందులో వేసి మిక్స్ చేయాలి. ఒక్క నిమిషం వేయించాక కొత్తిమీర చల్లి స్టవ్ ఆఫ్ చేయాలి. ఇంతే సింపుల్.. రెస్టారెంట్ స్టైల్ స్పైసీ, టేస్టీ చిల్లీ ఎగ్స్ రెసిపీ రెడీ అయ్యింది. ఇలా ఇంట్లోనే రెస్టారెంట్ లెవల్ స్పైసీ అండ్ క్రిస్పీ చిల్లీ ఎగ్స్ రెసిపీని సులభంగా తయారు చేయండి. ఇంకెందుకు ఆలస్యం ఇది ఓసారి ప్రయత్నించి మీ కుటుంబ సభ్యులకు సర్ప్రైజ్ ఇవ్వండి.



# టూత్ బ్రష్ ఎన్ని రోజులకు మారుస్తున్నారు?

చాలా మంది రోజుల తరబడి ఒకే బ్రష్‌ను ఉపయోగిస్తుంటారు. ఈ పద్ధతి సరైనది కాదు. కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్రష్‌లను మార్చాలి. బ్రష్‌లు అరిగిపోయిన తర్వాత కూడా చాలా మంది వాటిని ఉపయోగించడం కొనసాగిస్తారు. ఈ రకమైన బ్రష్‌ను అస్సలు ఉపయోగించకూడదు. నోటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం అంటే కేవలం పళ్ళు తోముకోవడం మాత్రమే కాదు. నోటి ఆరోగ్యం కోసం చాలా మంది సాల్టెడ్ టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేసుకుంటారు. కానీ అసలు సమస్య వేరే చోట ఉంది. నోటి ఆరోగ్యం చాలావరకు టూత్ బ్రష్ మీద ఆధారపడి ఉంటుందని దంత వైద్యులు అంటున్నారు. చాలా మంది రోజుల తరబడి ఒకే బ్రష్‌ను ఉపయోగిస్తుంటారు. ఈ పద్ధతి సరైనది కాదు. కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్రష్‌లను మార్చాలి. బ్రష్‌లు అరిగిపోయిన తర్వాత కూడా చాలా మంది వాటిని ఉపయోగించడం కొనసాగిస్తారు. ఈ రకమైన బ్రష్‌ను అస్సలు ఉపయోగించకూడదు. ఏదైనా అంటు వ్యాధి నుండి కోలుకున్న తర్వాత మీ టూత్ బ్రష్‌ను మార్చడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఆ వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా లాలాజలంలో ఉండి, బ్రష్ పొడవైన కమ్మీలలో ఎక్కువ కాలం ఉంటుంది. ఆ కుంచె నుంచి ఆ వ్యాధి తరువాత మళ్ళీ వ్యాపిస్తుంది. దంతాల వెలికితీత తర్వాత లేదా నోటి లోపల ఏ రకమైన శస్త్రచికిత్స జరిగినా.. ఆ తర్వాత మీ టూత్ బ్రష్‌ను ఖచ్చితంగా మార్చడం కూడా మర్చిపోవద్దు. ఇటీవల, దంతాలను తోముకోవడానికి ఎలక్ట్రిక్ టూత్ బ్రష్‌ల వాడకం అందుబాటులోకి వచ్చింది. ఈ బ్రష్ హెడ్‌ను కూడా ప్రతి రెండు నుండి మూడు నెలలకు ఒకసారి మార్చాలి. సాధారణ బ్రష్‌ల కంటే ఇలాంటి బ్రష్‌ల ముళ్ళగరికెలు త్వరగా అరిగిపోతాయని వైద్యులు అంటున్నారు.



# వేసవిలో రోజంతా బూట్లు ధరించే వారు అలర్ట్..



కొంతమంది తమ దుస్తులకు సరిపోయేలా బూట్లు కొని ధరిస్తారు. కానీ వేసవిలో కూడా కొంతమంది రోజంతా బూట్లు ధరించి తిరుగుతుండటం మీరు చూసే ఉంటారు. వేసవిలో బూట్లు ఎక్కువగా ఇష్టపడే వారు ఈ విషయాలు కొన్ని తెలుసుకుంటే మంచిది. వేసవిలో బూట్లు వేసుకునే వారి పాదాలకు గాలి అంతగా తగలదు. మార్కెట్‌లోకి వచ్చే రంగురంగుల, ఆకర్షణీయమైన స్టైలిష్ షూ ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అయితే బూట్లలో కూడా చాలా రకాలు ఉంటాయి. కొంతమంది తమ దుస్తులకు సరిపోయేలా బూట్లు కొని ధరిస్తారు. కానీ వేసవిలో కూడా కొంతమంది రోజంతా బూట్లు ధరించి తిరుగుతుండటం మీరు చూసే ఉంటారు. వేసవిలో బూట్లు ఎక్కువగా ఇష్టపడే వారు ఈ విషయాలు కొన్ని తెలుసుకుంటే మంచిది. వేసవిలో బూట్లు వేసుకునే వారి పాదాలకు గాలి అంతగా తగలదు. చాలా మంది రోజంతా బూట్లు ధరిస్తారు. ఇంటికి వచ్చిన తర్వాత కూడా సాక్స్‌లను ధరించి నడవకూడదు. ఎండ, వేడి కారణంగా పాదాలు విపరీతంగా చెమట పడుతుంటాయి. బూట్లు బిగుతుగా ఉండటం వల్ల పాదాలు దుర్వాసన వస్తాయ. ఈ సీజన్‌లో వీలైనంత వరకు తోలు బూట్లు ధరించడం మానుకోవాలి. వేసవిలో చాలా బిగుతుగాలేని సౌకర్యవంతంగా ఉండే బూట్లు లేదా పాదరక్షలను వినియోగించడం మంచిది. బిగుతుగా ఉండే బూట్లు ధరించడం వల్ల రక్త ప్రసరణ సమస్యలు, వాపు, పాదాలలో నొప్పి వస్తుంది. గాలి ప్రసరణ లేకుండా రోజంతా పాదాలను బూట్లలో ఉంచడం వల్ల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, ఫంగస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి ఇలాంటి సమస్యలను నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అందువల్ల తేలికైన, గాలి వెళ్ళే పాదరక్షలను ధరించడం ఉత్తమం. మీరు బూట్లు ధరిస్తే, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. బూట్లు, సాక్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోతే, పాదాలకు చర్మ వ్యాధులకు దారితీస్తుంది. వేసవిలో బరువైన బూట్లు ధరించ కూడదు. దీనివల్ల పాదాలు ఎక్కువగా చెమట పడతాయి. ఎల్లప్పుడూ క్లాత్ బూట్లు, కాటన్ సాక్స్ మాత్రమే ధరించాలి. ఈ సమయంలో వీలైనంత వరకు నైలాన్ లేదా పాలిస్టర్‌తో చేసిన సాక్స్‌లను ధరించడం మానుకోండి.

# ముంబై ధమాల్... సంజూ సెంచరీ, అకీల్ స్పిన్ మ్యాజిక్ తో సీఎస్కే సూపర్ విక్టరీ

**ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ ఘన విజయం**

**అజేయ సెంచరీతో చెలరేగిన సంజు శాంసన్**

**4 వికెట్లతో ముంబై బ్యాటింగ్‌ను కుప్పకూల్చిన అకీల్ హోసేన్**

**103 పరుగుల భారీ తేడాతో గెలిచిన సీఎస్కే**

**పేలవ ప్రదర్శనతో చేతులెత్తేసిన ముంబై బ్యాటర్లు**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ అద్భుత విజయం నమోదు చేసింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై 103 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. సంజు శాంసన్ (101లి) అద్భుత శతకంతో కదంతొక్కగా, బౌలింగ్‌లో అకీల్ హోసేన్ (4/17) మాయ చేయడంతో చెన్నై సునాయాసంగా గెలుపొందింది. 208 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. 11 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయింది. స్పిన్నర్ అకీల్ హోసేన్ ధాటికి ముంబై బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. సూర్యకుమార్ యాదవ్ (36), తిలక్ వర్మ (37) కాసేపు పోరాడినా, వీరిద్దరూ ఔటయ్యాక మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. దీంతో ముంబై 19 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. చెన్నై బౌలర్లలో అకీల్ హోసేన్ 4 వికెట్లతో ముంబై పతనాన్ని శాసించగా, నూర్ అహ్మద్ రెండు వికెట్లు తీశాడు. అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్‌కింగ్స్, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజు శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి రుతురాజ్ గైక్వాడ్ (22), డెవాల్డ్ బ్రెవిస్ (21) నుంచి కొంత సహకారం లభించింది. ముంబై బౌలర్లలో గజన్‌ఫర్ రెండు వికెట్లు పడగొట్టాడు.



# మరో సెంచరీ బాదిన సంజూ... సీఎస్కే భారీ స్కోరు



**ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో చెలరేగిన సంజూ శాంసన్**

**54 బంతుల్లో 101 పరుగులతో అజేయ శతకం**

**ఈ సీజన్‌లో శాంసన్‌కు ఇది రెండో సెంచరీ**

**నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసిన చెన్నై సూపర్ కింగ్స్**

**ముంబై ఇండియన్స్ ముందు 208 పరుగుల భారీ లక్ష్యం**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుత ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్‌పై సెంచరీతో మెరిసిన శాంసన్, తాజాగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మరో అజేయ శతకం బాదాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో శాంసన్ (101 నాటౌట్: 54 బంతుల్లో, 10 ఫోర్లు, 6 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో, చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. చెన్నై ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ (22) వేగంగా ఆరంభించినా, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు స్వల్ప స్కోర్లకే వెనుదిరిగినా, సంజూ శాంసన్ మాత్రం ఒక వైపు క్రీజులో పాతుకుపోయి ముంబై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి డివాల్డ్ బ్రెవిస్ (21), జేమీ ఓవర్టన్ (15) నుంచి కొంత సహకారం లభించింది. ముంబై బౌలర్లలో ఏఎం గజన్‌ఫర్, అశ్విని కుమార్ చెరో రెండు వికెట్లు తీయగా, జస్ప్రీత్ బుమ్రా ఒక వికెట్ పడగొట్టాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా రెండు ఓవర్లలోనే 38 పరుగులు సమర్పించుకున్నాడు. ముంబై ఇండియన్స్ విజయానికి 208 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.

# టాస్ వేళ రుతురాజ్ పేరు మర్చిపోయిన రవిశాస్త్రి... వీడియో ఇదిగో!

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోరులో విచిత్ర సంఘటన**

**చెన్నై సారథి రుతురాజ్ గైక్వాడ్ పేరు మర్చిపోయిన వ్యాఖ్యాత రవిశాస్త్రి**

**కొన్ని క్షణాలు ఆగి, గుర్తు తెచ్చుకుని పేరు పలకడంతో నవ్వులు**

**సామాజిక మాధ్యమాల్లో ఈ ఘటన దృశ్యాలు వైరల్**

**టాస్ గెలిచి ముంబై ఇండియన్స్ క్షేత్రరక్షణ ఎంపిక**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య పోరులో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. వాంఖడే మైదానంలో టాస్ సమయంలో... భారత క్రికెట్ దిగ్గజం, ప్రముఖ వ్యాఖ్యాత రవిశాస్త్రి, చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ పేరును క్షణకాలం పాటు మర్చిపోయాడు. దీంతో అతడు కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉండిపోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే, రవిశాస్త్రి ఇరు జట్ల సారథులను పరిచయం చేసే క్రమంలో, ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా పేరు చెప్పి, “నీలిరంగు జట్టు తరపున హార్దిక్ పాండ్యా, పసుపుపచ్చ జట్టు తరఫున...“ అంటూ ఒక్కసారిగా ఆగిపోయాడు. కొన్ని క్షణాల విరామం తర్వాత, గుర్తు తెచ్చుకుని “రుతురాజ్ గైక్వాడ్“ అని పలికాడు. ఈ చిన్న పొరపాటుతో మైదానంలో నవ్వులు విరిశాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించాయి. ఈ పోరులో హార్దిక్ పాండ్యా టాస్ గెలిచి, ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఈ సందర్భంగా రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ, “మేము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. వాంఖడేలో మొదట బ్యాటింగ్ చేసినా, బౌలింగ్ చేసినా ఉత్తమ ప్రదర్శన ఇవ్వాల్సిందే. మా ఆటతీరు బాగుంది, కానీ కొన్ని కీలక సమయాల్లో మాకు అనుకూలంగా మలుచుకోలేకపోతున్నాం“ అని వివరించారు. కాగా, తొడ కండరాల గాయం కారణంగా ముంబై ఆటగాడు రోహిత్ శర్మ ఈ పోటీలో ఆడలేదు. మరోవైపు, పిక్క కండరాల నొప్పితో బాధపడుతున్న చెన్నై ఆటగాడు ధోని ఇంకా కోలుకోకపోవడంతో ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటివరకు మైదానంలోకి అడుగుపెట్టలేదు.




# సమవుజ్జీల పోరు... సీఎస్కేపై టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే)తో కీలక మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ (ఎంఐ) కెప్టెన్ హార్దిక్ పాండ్యా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ముంబైలోని వాంఖడే స్టేడియం ఈ హైవోల్టేజ్ పోరుకు వేదికగా నిలిచింది. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ కావడంతో అభిమానుల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ముంబై, చెన్నై జట్లు ఆరేసి మ్యాచ్‌లు ఆడగా.. చెరో రెండు విజయాలు, నాలుగు ఓటములతో సమానంగా ఉన్నాయి. వరుస ఓటముల తర్వాత గత మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలిచి ముంబై తిరిగి ఫామ్‌లోకి రాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో చెన్నై 10 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. టాస్ గెలిచిన అనంతరం హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ, “మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. గత మ్యాచ్‌లో మా ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. అదే ఉత్సాహాన్ని కొనసాగించాలనుకుంటున్నాం. ఈ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం, అందుకే లక్ష్యాన్ని ఛేదించాలని నిర్ణయించుకున్నాం. జట్టులో ఎలాంటి మార్పులు చేయడం లేదు“ అని తెలిపాడు. గాయం కారణంగా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌కు కూడా దూరమయ్యాడు. మరోవైపు, చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ, “మేం కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. వాంఖడేలో బాగా ఆడటం ముఖ్యం. కొన్ని కీలక సమయాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. ధోనీ లేకపోయినా, అతడి వల్లే మాకు దేశవ్యాప్తంగా ఇంత మద్దతు లభిస్తోంది. ఈ మ్యాచ్‌లో అభిమానులను సంతోషపెడతామని ఆశిస్తున్నాం“ అని చెప్పాడు. చెన్నై జట్టులో ఒక మార్పు చోటుచేసుకుంది. మాథ్యూ షార్ట్ స్థానంలో ప్రశాంత్ వీర్ ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడు. ముంబై ఇండియన్స్ జట్టు: క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్, మిచెల్ శాంట్నర్, క్రిస్ భగత్, జస్‌ప్రీత్ బుమ్రా, అల్లా ఘజన్‌ఫర్, అశ్వని కుమార్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్లు: మయాంక్ రావత్, కార్బిన్ బాష్, రాజ్ బావా, డానిష్ మలేవార్, రఘు శర్మ. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, డివాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, అన్షుల్ కంబోజ్, నూర్ అహ్మద్, ముఖేష్ చౌదరి, గుర్‌జప్‌నీత్ సింగ్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్లు: ప్రశాంత్ వీర్, మాథ్యూ షార్ట్, మాట్ హెన్రీ, అకీల్ హోసేన్, ఉర్విల్ పటేల్.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## రామ్ చరణ్ ను కలిసిన 'వాళా 2' టీమ్



**మలయాళ బ్లాక్‌బస్టర్ 'వాళా 2' తెలుగులో రిలీజ్**

**రామ్ చరణ్ ను కలిసిన చిత్రబృందం**

**సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న సాహు గారపాటి, అర్చన**

**షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై తెలుగులో విడుదల కానున్న చిత్రం**

**దర్శకుడు విపిన్ దాస్, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపిన చరణ్**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మలయాళంలో భారీ విజయం సాధించిన 'వాళా 2' చిత్ర బృందానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. మలయాళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమాను రేపు (ఏప్రిల్ 24) తెలుగులోనూ విడుదల చేస్తుండటంతో, చిత్ర బృందానికి ఆయన మద్దతు ప్రకటించారు. ఈ విషయాన్ని రామ్ చరణ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇవాళ 'వాళా 2' టీమ్ పెద్ది సెట్స్ పై రామ్ చరణ్ ను కలిసింది.దీనిపై రామ్ చరణ్ స్పందిస్తూ, ""వాళా 2' టీమ్‌ను కలవడం చాలా ఆనందంగా ఉంది. మలయాళంలో భారీ విజయం సాధించిన ఈ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగు వారికి అందిస్తున్న నిర్మాతలు సాహు గారపాటి, అర్చనలకు నా అభినందనలు" అని పేర్కొన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ ప్రాజెక్టు వెనుక కీలక శక్తిగా ఉన్న దర్శకుడు విపిన్ దాస్, మరో దర్శకుడు సావిన్ ఎస్ఏతో పాటు, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌కు, యువ చిత్ర బృందానికి రామ్ చరణ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.


## సెలబ్రిటీలు నాకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోతుంటారు: గీతా మాధురి

**నోయల్ టాక్ షోలో సంచలన వ్యాఖ్యలు చేసిన గీతా మాధురి**

**తాను కాఫీ షాపులకు వెళ్లినప్పుడల్లా ఎవరో ఒక సెలబ్రిటీ జంట కనబడుతుందన్న గీత**

**వాటి గురించి చెబితే కాపురాలు కూలిపోతాయని వ్యాఖ్య**

టాలీవుడ్ సింగర్ గీతా మాధురి సాధారణంగా వివాదాలకు దూరంగా ఉంటారు. అనవసరమైన విషయాల జోలికి ఆమె వెళ్లరు. గాయకుడు నోయెల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ టాక్ షోలో పాల్గొన్న ఆమె... సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. ఇంటర్వ్యూలో గీత మాట్లాడుతూ... తాను చాలా అరుదుగా కాఫీ షాపులకు వెళతానని, కానీ వెళ్ళినప్పుడల్లా ఎవరో ఒక సెలబ్రిటీ జంట తనకు అక్కడ 'రెడ్ హ్యాండెడ్'గా దొరికిపోతారని చెప్పారు. "నేను వెళ్ళిన ప్రతిసారీ ఎవరో ఒకరు నాకు దొరుకుతూనే ఉంటారు. నేను చూసిన వాటి గురించి ఇప్పుడు నోరు విప్పితే చాలా మంది కాపురాలు కూలిపోవడం ఖాయం" అని ఆమె నవ్వుతూనే సంచలన విషయాన్ని వెల్లడించారు. ఆమె వ్యాఖ్యలు సోషల్ వీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె చూసిన ఆ 'సీక్రెట్ కపుల్స్' ఎవరు? వారు టాలీవుడ్ ప్రముఖులేనా? అని సోషల్ మీడియాలో నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు.





## నేను నటిని.. కంటెంట్ క్రియేటర్‌ని కాదు: శివాత్మిక రాజశేఖర్

**ఇండస్ట్రీలో నిలబడాలంటే ప్రతిభ ఉండాలన్న శివాత్మిక**

**'దొరసాని'లో నటన వల్లే తనకు 'రంగమార్తాండ'లో అవకాశం వచ్చిందని వెల్లడి**

**సోషల్ మీడియాలో ఎక్కువ ఫాలోవర్లు ఉన్నవారికి సినిమాల్లో అవకాశాలు ఇస్తున్నారని విమర్శ**

ప్రముఖ సినీ నటులు రాజశేఖర్, జీవితల కుమార్తె శివాత్మిక ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... నెపోటిజం, సినిమా అవకాశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజశేఖర్ కూతురిగా దర్శకులను కలిసే అవకాశం తనకు సులభంగా రావొచ్చు కానీ, ప్రతిభ ఉంటేనే ఇండస్ట్రీలో నిలబడగలమని ఆమె స్పష్టం చేసింది. తనకు 'రంగమార్తాండ'లో అవకాశం రావడానికి 'దొరసాని'లోని తన నటనే కారణమని గుర్తు చేసింది.

తాను రాజశేఖర్ కూతురిని అని తెలిసి కూడా కొన్ని ప్రాజెక్టుల నుంచి తనను తప్పించారని, దానికి కారణం తనకంటే మరొకరికి సోషల్ మీడియాలో ఎక్కువ మంది ఫాలోవర్లు ఉండటమేనని వెల్లడించింది. "నేను ఒక నటిని, కంటెంట్ క్రియేటర్‌ని కాదు. ఒక పాత్రకు నటి సెట్ అవుతుందా లేదా అని చూడాలి కానీ, ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లను చూసి అవకాశాలు ఇవ్వడం ఏంటి?" అని ఆమె పరిశ్రమ తీరును ప్రశ్నించింది.